నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 02 ఆగస్టు 2025

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

సుల్తానాబాద్, ఆగస్టు 01 (నినాదం):
సుల్తానాబాద్ మండలంలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి.రెండు వేర్వేరు ఘటనలో ఇద్దరు చనిపోయారు.నలుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ సమీపంలో అర్ధరాత్రి 2 గంటల సమయంలో రెండు లారీలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లారీ కొత్తగూడెం నుండి ఢిల్లీకి మిర్చి లోడుతో వెళుతుండగాసుల్తానాబాద్ సమీపం లోకి రాగానే కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు వెళుతున్న లారీని ఢీకొంది. లారీని క్లీనర్ నడుపుతుండగా డ్రైవర్ నిద్రిస్తున్నాడని ముందుగా వెళ్తున్న లారీని వేగంగా ఢీకొనడంతో లారీ క్యాబిన్ లో ఉన్న శాఖిల్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గర్రెపల్లిలో ...

రెండు బైకులు డి ఒకరు మృతి ..
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూరు గ్రామానికి చెందిన శివపల్లి రవీందర్ (56) సం, కొత్తూరి రాజయ్య తో కలిసి గర్రెపల్లి లో కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి గర్రెపల్లికి నుండి సుల్తాన్పూర్కు వెళుతుం డగా రాత్రి సమయంలో గర్రెపల్లి నుండి సుల్తాన్పూర్ వైపు వస్తున్న మరో ద్విచక్ర వాహనం అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయని, సుల్తానాబాద్ ప్రభుత్వఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీం నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.కొత్తూరు రాజయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య శివపల్లి సత్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

ప్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాం.

పాత వస్తువులు, కూలర్స్, పూలకుండీలలో నీరు నిల్వ ఉంచరాదు.

ఖమ్మం నగరం 3వ డివిజన్ లోని రెయిన్‌బో నగర్ నందు నిర్వహించిన ప్రైడే డ్రైడే పాల్గొన్న కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు01(నినాదం):
ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రెయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రేర్ మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరుగు పందెం పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

మల్లర్ ఆగష్టు 01(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ రావ్ మండలం ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మీర భవాని ప్రసాద్ ఈనెల 3-4 తేదీనాడు జేఎన్ఎస్ హన్మకొండలో జరగబోయే 11వ రాష్ట్రస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు గత నెల 29వ తారీఖు నాడు జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యాడు ఎంపికైన క్రీడాకారున్ని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పూర్ణ చందర్రావు, ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు, మరియు ఉపాధ్యాయులు సతీష్ ,రమేష్, నాగేశ్వరరావు, సారయ్య, మధుబాబు, కిరణ్, తాజుద్దీన్, రాజేందర్, దేవేందర్, రాజేందర్, ప్రదీప్, విజయలక్ష్మి, లలిత, శైలజ అభినందించారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

వైరా ఆగస్టు 1 (నినాదం):
వైరా మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా ఆలయ, మధు విద్యాలయం, సుందరయ్య నగర ఏరియాలోని 05,06, 09వ వార్డులకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు స్థానిక ఎన్ వి ఎస్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆయా డివిజన్ అధ్యక్షుల ఎన్నిక నిర్వహించి అధ్యక్షులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరవాత నిరంతరం ప్రజా సంక్షేమ కోసం పని చేస్తుంది కానీ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని దోచుకు దోచుకొని రాష్ట్రాన్ని విధ్వంస ఖాండగ మార్చితే ప్రజలు అది గమనించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినారు. ఆది వార్వలేక ఈ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంది మీ విమర్శలను ప్రజలు గమనిస్తున్నారు. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలిపించాలని తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్ల, ఉచిత విద్యుత్ 200 యూనిట్ల లోపు అందిస్తుంది, మహిళల ప్రయాణం చేయుటకు ఉచిత రవాణా, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం వడ్లకు క్వింటాకు 500 బోనస్, రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందన్నారు.

బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా

జవహర్ నగర్ ఆగస్టు 1 (నినాదం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు అలవికాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 2వ తేదీన ఇంద్రా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీమోర్చా అధ్యక్షులు గంధమల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని బిసి సంఘాలన్నీ తరలివచ్చి బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా చేపట్టాలని రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా యువ నేత రంగుల శంకర్ నేత పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలపై కాంగ్రెస్ కపట నాటక మాడుతుందని బీసీ రిజర్వేషన్లు పూర్తి 42 శాతం బీసీలకే చెందాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యాపరంగా ఉద్యోగ పరంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని బీసీలకు అన్ని శాఖలలో ఉన్న 56% జనాభా దామాషా ప్రాతిపదికన అర్హతలు కల్పించాలని బిసీలకు మొత్తం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిజెపి చేసే ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని జవహర్ నగర్ నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జవహర్ నగర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

పేద విద్యార్థులకు చేయూత అందించాలి

పాఠశాల విద్యార్థులకు దుస్తులు, బూట్లు పంపిణీ

సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ కొనకళ్ల సుధారాణి

ఖమ్మం, ఆగస్టు 1 (నినాదం న్యూస్):
పేద విద్యార్థులకు చేయూత అందించాలని సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. శుక్రవారం ఆమె కత్తుల వీరమ్మ మెమోరియల్ ఎయిడెడ్ పాఠశాలలో .61. మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, అప్పుడే వారు చదువులో రాణింగలుగుతారని సుధారాణి అన్నారు. విద్యను మించింది ఏదీ లేదని, పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నారు. మనిషికి కావలసింది ఆహారమే కానీ, విద్యలో రాణించాలంటే విద్యార్థులకు ఆహార్యం ముఖ్యం కాబట్టి ఈ స్కూల్ పిల్లలకు యూనిఫాం ఉంది కానీ బెల్ట్ కొనుక్కోవడం కూడా చాలా కష్టమైన విషయం అని తీసుకొని బూట్లు అందించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, అలివేలు ఉపాధ్యాయురాలు నాగమణి పాల్గొన్నారు.

కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ సేవలు,జ్ఞాపకాలు చిరుకాలం ప్రజల మదిలో చెరిగిపోకుండా నిలిచిపోతాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ తెలిపారు. దివంగత కూన వెంకటేష్ గౌడ్ చేసిన ప్రజాసేవను తన కుమారులు కూన శ్రావణ్ గౌడ్, కూన గౌరిశంకర్ గౌడ్, తన కుటుంబ సభ్యులు గాజులరామారంలో కెవిఎస్ కన్వెన్షన్ లో కీ"శే కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కెవిఎస్ కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కూన అంతయ్య గౌడ్ లు విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం సహృదయులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా తన కుమారులు శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి బంగారు తోరణాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కూన కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

మెడికవర్ ఆసుపత్రిలో తనిఖీలు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 1 (నినాదం):
నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఎల్లమ్మగుట్టలో గల మెడికవర్ ఆసుపత్రిని ఆరోగ్య శ్రీ ట్రస్టు అధికారులు తనిఖీలు నిర్వహిం చారు. శుక్రవారం మెడికవర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ జీఎం డా.రాంబాబు నాయక్ ఆసుపత్రి లో ఆరోగ్య శ్రీ ట్రస్టు సేవలు ఎలా అందుతున్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ లో జరుగుతున్న వైద్యంలో ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెడికవర్ లో ఆరోగ్య శ్రీ సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ ఈఓ శ్రీనివాస్, చంద్రశేఖర్, మేనేజర్ ఆర్. సత్యనారాయణ, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో సత్యసాయి వేద పాఠశాలలో కుంకుమ పూజలు

వైరా ఆగస్టు 1 (నినాదం): వైరా లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా వాసవి వనిత కిట్టి సభ్యుల ఆధ్వర్యంలో. శ్రీ సత్యసాయి వేద పాఠశాల లోసత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. కోదండ రామాలయంలో కుంకుమ పూజ కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ లు నిర్వహించారు. శ్రీ వేద పాఠశాల నందు తొమ్మిదిన్నర గంటలకు వేద పఠనం భజన కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు గోపూజలు నిర్వహించారు. వేద పాఠశాల నందు చెట్లు నాటారు స్వామివారికి హారతి అనంతరం పాఠశాల నందు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు, వివిధ శాఖలధిపతులు ఫారెస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ కోదండ రామాలయంలో కొదుమూరి భాగ్యలక్ష్మి, బొగ్గవరపు సునీత, వాసవి వనిత కిట్టి సభ్యులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించి పూజ సామాగ్రిని నిర్వాహకులు అందించారు.

నిబద్ధతతో లక్ష్యసాధన సాధ్యం

హుజూర్ నగర్, ఆగస్ట్ 1,(నినాద్):
ఆధునిక సమాజంలో నేటి యువ తకు నిబద్ధతతోనే లక్ష్యసాధన సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని మోటివేషనల్ స్పీకర్, ఇన్నాక్ నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత పేర్కొన్నారు. మండల పరిధిలోని కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని దానిని క్రమశిక్షణతో అనుసరిస్తూ కష్టపడి చదవాలని సూచించారు. తాము ఎంచుకున్న ఉన్నతమైన మార్గంలో మంచి ఫలితాలను పొందాలంటే విద్యార్థి దశ నుంచి ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదవాలని తద్వారా లక్ష్యాలను సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత విద్యలో నైపుణ్యత తో పాటు సామాజిక అంశాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో నడిచి గొప్ప లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమ, సాధన అంశాలను అనుసరిస్తే యువత సమాజానికి మార్గదర్శకులు గా నిలుస్తారని ఆమె తెలిపారు. క్లబ్ అధ్యక్షులు లైన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయ బృందం, లైన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రామయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

-జొన్నలగడ్డ కోటేశ్వరరావు

కోదాడ, ఆగస్టు 1 (నినాదం):
ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని అనంత గిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జొన్నల గడ్డ కోటేశ్వర రావు అన్నారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయ న్నారు. ఆహార భద్రత కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఎవరు కార్డు రాలేదని కంగారు పడవుద్దన్నారు. పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు-01(నినాదం):
ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే -ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ సమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు.
రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా పై ఇద్దరు ఉద్ధండుల మార్క్ పడేనా!

వికారాబాద్, ఆగస్టు 1 (నినాదం) :
తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా కేంద్రం వికారాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ స్పీకర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న గడ్డం ప్రసాద్ కు మార్ ల ప్రభావం జిల్లా అభివృద్ధి పై ఉండనున్నది అనేది జిల్లా ప్రజల విశ్వాసం. ఈ నేపథ్యంలో వారి పాలనలో జిల్లాకు అన్ని విధాలుగా ఇద్దరు ఉద్ధండుల మార్క్ ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి మార్క్ కొడంగల్ నియోజకవర్గంలో స్థిరస్థాయిగా ఉండేవిధంగా ఆయన కృషి మొదలు పెట్టారు. పలు అభివృద్ధి పనులకు బీజం వేస్తున్నారు. జిల్లా కేంద్రం వికారాబాద్ ను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్న దృఢసంకల్పంతో శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ ఉన్నారు. 9,27,140 జనాభా, 3,386 కిలోమీటర్లు విస్తీర్ణం,516 గ్రామాలు, 18 మండలాలు, నాలుగు మునిసిపల్ లు ఉన్న ఈ జిల్లా లో ఇద్దరు కీలక నేతలు ఏలాంటి అభివృద్ధిని చేపట్టానున్నారోనని జిల్లా ప్రజలు వేచిచూస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉపాధి అవకాశాలు ఆశించిన రీతిలో లేవు. తాండూర్ నియోజకవర్గంలో సిమెంట్ కర్మాగారాలు, నాపరాతి గనులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గం ప్రజలకు కొంత ఉపాధి లభిస్తుంది. మిగతా నియోజకవర్గాల్లో సహితం పుష్కలంగా ఉపాధి లభించేవిధంగా నేతలు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రజలు భావిస్తున్నారు. జిల్లా కేంద్రం సమస్యల పుట్టల తయారయిందని 53,143 మంది జనాభా ఉన్న పట్టణం లో డ్రెస్ కోడ్ ఉన్న ఉద్యోగులు కనిపించరని, ఉపాధి అవకాశాలు లేవని, యువత, నిరుద్యోగ యువత భావిస్తున్నారు. పేరుకే జిల్లా కేంద్రమని అభివృద్ధికి నోచుకోవడం లేదని చెబుతున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు సీఎం, శాసనసభ స్పీకర్ లు కృషి చేయాలని కోరుతున్నారు. రహదారి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉన్నదని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతమైన రోడ్లు లేవని అంటున్నారు. అభివృద్ధికి సోపానమైన రోడ్ల నిర్మాణం అనివార్యమని భావిస్తున్నారు. జిల్లా కేంద్రంలో వర్షం పడితే అడుగు వేయాలంటే భయమేస్తుందని, పట్టణంలో అంతర్గత రోడ్లు ఆధ్వానంగా ఉన్నాయని, వాటికి తోడు అస్తవ్యస్థమైన ట్రాఫిక్ సమస్య ఉన్నదని పట్టణ ప్రజలు నిత్యం తీవ్రఇబ్బందులు గురవుతున్నామని అంటున్నారు. జిల్లాకు మంచి అవకాశం వచ్చిందని ఇద్దరు నేతలు ఉన్నత స్థాయిలో ఉన్నారని జిల్లా కేంద్రంతో పాటు జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి

గుగులోతు అంజి నాయక్ గిరిజన శక్తి

హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు

లంబాడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 షెడ్యూల్లో చేర్చాలి

రాష్ట్ర బడ్జెట్లో బంజారాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలి

హుజూర్ నగర్ ,ఆగష్టు 01 (నినాదం): గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి నిమిత్తం గత ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి. రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే కుట్రను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి అని గిరిజన కార్పొరేషన్ల ద్వారానే గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అంజి నాయక్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టి (గిరిజన) కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో అత్యంత జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లు స్థానం కల్పించాలని గిరిజనులకు జిల్లా యూనిట్లుగా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని మైదాన ప్రాంతంలో ఐదు ఐటిడీలను ఏర్పాటు చేయాలని మూడు కార్పొరేషన్లను బంజారా సేవాలాల్ మహారాజ్ ఆదివాసి కొమరం భీమ్ కార్పొరేషన్ ఎరుకల నాంచారమ్మ కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని కోరారు ప్రభుత్వానికి అవసరం వచ్చిన మండలంగా లంబాడి భూములు గుర్తొస్తున్నాయి పరిశ్రమ ఫార్మా పరిశ్రమలో ప్రాజెక్టులు రోడ్లు ఏ పనైనా చుట్టుపక్కల ఉన్న లంబాడ్డా బ్రదావులని గుంజుకుంటున్నారని అంజి నాయక్ ఫైరయ్యారు ఆయన తక్షణమే మాట్లాడుతూ లంబాడీల భూముల జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లంబాడీలపై లంబాడీల మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారలు చేసేవారిని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా ధమాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలని ఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేలా చేసుకున్నాం. అది గిరిజన శక్తి విజయం అదేవిధంగా లంబడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం గిరిజన శక్తి పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వాన్ని పంపే విధంగా చేసుకున్నాం గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ చేసిన ఎన్నో సమస్యలను పరిష్కారం చేసుకున్నాం ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని చాలా భూములకు రైతులు సాగు చేస్తున్న రైతుల భూములకి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన శక్తి నిరంతరం గిరిజన జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడం లో ముందు వరుసలో ఉంటుందని డిమాండ్ చేశారు.

చిరుప్రాయంలోనే చిన్నారులకు గ్యాస్ట్రిక్ సమస్య

పిల్లలకు గ్లాసుడు పాలే ఆహారం

అల్పాహారం లేకుండానే బడికి వెళుతున్న చిన్నారులు

80శాతం ఇళ్లలో ఇదే పరిస్థితి

జంక్ ఫుడ్ అధిక బరువు ప్రమాదం

సమతుల ఆహారం అవసరమంటున్న వైద్యులు

కోదాడ,ఆగస్టు 1(నినాదం): నగరంలో జీవితాలు అన్నింటిలోనూ బిజీ అయిపోయాయి. చదువులోనూ... సంపాదన లోను.. ఆహార్యంలోను .. అవకావాలు అందుకోవడం లోనూ అంతా బిజీనే ఇంట్లో ఏడాది వయసున్న పిల్లలు ఉంటే అప్పుడే ఏ స్కూల్లోజాయిన్ చేయాలి. అక్కడ ఐఐటీ, అబాకస్ వంటి శిక్షణ ఇస్తున్నారా లేదు.. ఒలింపిక్స్ శిక్షణనిస్తున్నా లేదా! ఇలాంటి విషయాల పై గంటల కొద్దీ ఆలోచించే తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం విషయంలో సరిగా పట్టించుకోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. నగరంలోని చాలా మంది. తల్లిదండ్రులు ఉద్యోగాలు చేస్తున్నారు. దంపతులిద్దరూ. వారివారి పనుల్లో బిజీగా ఉండి స్కూలుకు వెళ్లే తమ పిల్లలను సరిగా పట్టించుకోవడం లేదు. వేళకు సరైన పౌష్టికాహారం పెట్టడం లేదు. ఉదయం అల్పాహారంలో భాగంగా నూటికి 80శాతం మంది తల్లిదండ్రులు గ్లాసు పాలతో కడుపు నింపి స్కూలుకు పంపుతున్నారని కొన్ని అధ్యయనాల్లో తేలింది. ఇంట్లో వంట చేసే సమయం లేక కొంతమంది.. ఓపిక లేక మరికొంత మంది తమ పిల్లలకు మార్కెట్లో రడీమెడ్గా దొరికే పిజ్జాలు, బర్గర్లు, చిప్స్ ప్యాకెట్లు, ఎగ్, వెజ్ ఫఫ్, సాండ్విచ్లు స్నాక్స్ లంచ్ బాక్సో పెట్టి పంపుతున్నారు. రాత్రి డిన్నర్ తర్వాత ఉదయం పుల్ మీల్కు బదులు గ్లాసు పాలతో సరిపెడుతుండటంతో తర్వాత కొద్దిసేపటికే కడుపు ఖాళీ కావడం గ్యాస్ట్రిక్ సమస్య తలెత్తి, ఇది కడుపు నొప్పికి కారణమవు తోంది. చిన్న పిల్లల వైద్యుల వద్దకు ఇటీవల పెరిగిన కేసుల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఇది పిల్లల శారీరక ఆరోగ్యంపైనే కాకుండా మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందంటు న్నారు వైద్యులు... ఇటీవల కాలంలో ఈ తరహా కేసులు తమ దృష్టికి ఎక్కువగా వస్తున్నట్లు పౌష్టికాహార నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఎదుగుదలకు ఆహారం ఎంత ముఖ్యమో వేలకు నిద్రకూడా అవసరమంటున్న వైద్యులు

ఇలా అయితే భారీ మూల్యం తప్పదు..

సాధారణంగా పిల్లలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అసలే వర్షాకాలం తరచూ వర్షపు నీటిలో తడవడం, కలుపిత నీరుతాగడం, నిల్వ చేసిన ఆహారం తీసుకోవడం వల్ల త్వరగా జబ్బున పడే ప్రమాదం ఉంది. ఈ సీజన్లో పిల్లలు ఎక్కువగా దగ్గు, జలుబు, తలనొప్పి, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి రోగాలకు గురువుతుంటారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల క్రానిక్ డిసీజ్ గా మారే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు ముఖ్యంగా ఈ సమయంలో పిల్లల ఆరోగ్యం పైక దృష్టి పెట్టాల్సి ఉంది. వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు హైజీన్ పెంచాలంటున్నారు. వైద్యులు ఆహారం తీసుకునే సమయంలోనే కాదు. తర్వాత కూడా చేతులను శుభ్రంగా కడగడం వారికి అలవాటు చేయాలి. కాచి చల్లార్చిన నీరును తాగించడం ద్వారా డయేరియా ముప్పు నుంచి బయటపడొచ్చు ఎదిగే పిల్లలకు వేళకు సరైన ఆహారం అందించకపోవడం వల్ల వారి మానసిక, శారీరక ఎదుగుదలపై ప్రభావం పడటంతో పాటు చదువులోనూ వెనుకబడటం ఖాయమంటున్నారు. వైద్యులు లేదంటే తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

సమతులాహారం అవసరం..

పిల్లలు ఖాళీ కడుపుతో ఉంటే గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. పిల్లలు చాలా వరకు చేతికి ఏది దొరికితే అదే తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో అయినా బయట అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. నిజానికి ఏ వయసు పిల్లలకు ఆహారం. ఎన్నిసార్లు అందించాలి. పంటి అంశాలపై తల్లిదండ్రులకు కనీస అవగాహన ఉండడం లేదు. ఉదయాన్నే పిల్లలను నిద్రలేవడం, హడావుడిగా స్కూలుకు రెడీ చేయడం, అల్పాహారంలో గ్లాసు పాలు తాగించడం, స్నాక్స్, లంచ్ బాక్సో బిస్కెటు పెట్టి పంపుతున్నారు. ఈ ఆహారంలో సరిపడా కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్లు, పీచుపదార్థం, విటమిన్లు, మినరల్స్ లేకపోవడంతో పిల్లల శారీరక మానసిక ఎదుగుదల పై ప్రభావం పడుతుంది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నా బాగా చదువుకోవాలన్నా వారికి వేళకు సమతుల ఆహారం పెట్టాలి. ఏది పడితే అది కాకుండా త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తక్కువ కెలరీలు ఉండేవి పెట్టాలి.

-డా.పార్థసారథి యార
ఎంబిబిఎస్ డిసిహెచ్.
చిన్న పిల్లల వైద్య నిపుణులు
కోదాడ

రేషన్ కార్డుల జారీ
నిరంతర ప్రక్రియ

కోదాడ,ఆగస్టు 1(నినాదం): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని అనంతగిరి మండ లం అమీనాబాద్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో శుక్రవా రం లబ్ధిదారు లకు రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రేపటి బహిరంగ చర్చకు రావాలి

మల్లాపూర్, ఆగస్టు 01 (నినాదం): యూరియా పంపిణీ పై అసత్య ఆరోపణలు చేస్తూ అబద్ధపు ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గం రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు గురువారం పత్రికా ముఖంగా విసిరిన సవాల్ ను స్వీకరించి, ఆగస్టు 2 శనివారం కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాలని మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణరెడ్డి, అంతడుపుల నరసయ్య, గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకెత నారాయణరెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం సుధాకర్ రెడ్డి, ఏలేటి లింగారెడ్డి, నేవూరి శ్రీధర్, నిగ రవి, మరిపెల్లి మల్లయ్య, నూతిపెల్లి రాజం, ఎర్ర భూమయ్య, రామ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

మహాదేవపూర్ ఎంపీడీవోగా రవీంద్రనాథ్

మహదేవపూర్ ఆగస్టు 1, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రవీంద్రనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవో గా పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ కు వెళ్ళగా, ఆయన స్థానంలో అదిలాబాద్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన రవీంద్రనాథ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్ ఎంపీడీవో గా బాధ్యతల ను అప్పగించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, ఏపీవో సునీత తో పాటు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

చిరు ఉద్యోగి నుంచి జిల్లా అధికారిగా
ఎదిగిన మహమ్మద్ రషీద్

భీమదేవరపల్లి ఆగస్టు 1 (నినాదం): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ జిల్లా సెరికల్చర్ అధికారిగా ఈరోజు పదవి విరమణ చేశారు. 1985లో ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ లో దినసరి కూలిగా సెరికల్చర్ డిపార్ట్మెంట్లో చేరి, ఆపరేటర్ గా, ఫార్మ్ ఫోర్ మెన్ గా, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ గా, సెరికల్చర్ ఆఫీసర్గా అంచెలంచెలుగా ఎదిగి 42 సంవత్సరాల పాటు ఈ విభాగంలో సేవలు చేసేందుకు అవకాశం కల్పించిన ప్రజలకు అధికారులకు ప్రజాప్రతిని ధులకు తోటి సహ ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.హన్మకొండ జిల్లా అధికారి విజయలక్ష్మి, సెరికల్చర్ అధికారి శ్రీ పల్లె కమలాకర్ రెడ్డి, చింతల రోహిత్, వడ్లకొండ ఐలయ్య, రవళి మంజువాని సత్యనారా యణ రెడ్డి ఉప్పు రమేష్ బండి ఎల్లయ్య సుయభా ఖాన్ మజూర్ హుస్సేన్ పాల్గొన్నారు.

పోరాడి సాధించుకుందాం : మందకృష్ణ మాదిగ

హుజూర్ నగర్, ఆగస్టు 1 (నినాదం): హుజూర్ నగర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత. బీడీ.గీత కార్మికులు.కండరాలు క్షీణిత వ్యాధి కలిగిన వారికి పెన్షన్ పెంచాలని.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి.మహాజన సోషలిస్ట్ పార్టీ అనుబంధ సంఘాలు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా సభను హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులు వితంతువులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కోసం2007 నుండి.ఎమ్మార్పీఎస్ ముందుండి పోరాడుతుందని.ఏ రాజకీయ పార్టీలు ప్రతిపక్ష పార్టీలు కూడా మాట్లాడటం లేదని ఆగ్ర వ్యక్తం చేసినారు.నేను పెన్షన్ తీసుకునే నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వాడిని కాబట్టి వారి బాధలు అర్థం చేసుకొని ఎమ్మార్పీఎస్ పక్షాన పోరాడుతున్నాం.ప్రభుత్వం ఇచ్చిన హామీను అమలు చేయకుండా మళ్లీ వృద్ధులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేస్తేనే పెన్షన్లు పెంచుతున్నారు.కాబట్టి.మంత్రులు నియోజకవర్గాల నుండి జిల్లా సభలను ఏర్పాటు చేసుకొని ఆగస్టు 13 న హైదరాబాద్ సభకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబా అధ్యక్షులు చింత సతీష్ వి హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి గడ్డం కాశీం వి హెచ్ పి ఎస్.జిల్లా ఇన్చార్జి రుద్ర పోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి పోరి రాజు మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఎం జి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ జిల్లా నాయకులు చింతిర్యాల నాగయ్య మాదిగ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు మాదిగ.సోంపొంగు రవీంద్ర మాదిగమీసాల శరత్.మంద వెంకటేశ్వర్లు గుండెపంగు బాబు మాదిగ ఇందిరాల పిచ్చయ్య లక్ష్మణరావు రూప రాణి. వీరలక్ష్మి ప్రశాంతి. తదితరులు పాల్గొన్నారు.

మండల బంద్ ని జయప్రదం చేయండి
-సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు

వెంకటాపురం(నూగూరు) ఆగస్టు 01,(నినాదం): మండలం కేంద్రం నుండి యాకన్నగూడెం వరకు పాడైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నడుస్తున్న ఇసుక రీచ్ ల వలన ప్రతినిత్యం వస్తున్న వేలాది ఇసుక లారీల వల్ల వెంకటాపురం నుండి యాకన్న గూడెం వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ప్రజల అవసరాలకు వాహనాలు రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారిందని, నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో అమాయక ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష నాయకులు ఇసుక కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి, కోట్ల రూపాయలు లాభాల కోసం ప్రజల ప్రాణాలను బలికుంటున్నారని విమర్శించారు.మండల ప్రజలు అనేక ఏళ్లగా పోరాడి సాధించుకున్న రహదారి సౌకర్యాన్ని వీళ్ళు సర్వనాశనం చేస్తున్నారని ఈ విద్యాసాన్ని అడ్డుకోవలసిన ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి రహదారుల ధ్వంసం కావడానికి కారణమైందని ఆరోపించారు. గడిచిన రెండు నెలలుగా ఆర్టీసీ బస్సులు మండలంలో నడవడం లేదని పార్టీ ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం కానీ ఆర్టీసీ అధికారులు గాని పట్టించుకునే దాఖలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రోడ్లపై ఆందోళన చేసినప్పుడల్లా, గోతులు పూడ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల మరమ్మతుకు ముందుగా 11 కోట్లు కేటాయించి సంవత్సరం గడిచాక ఇదే రోడ్లకు కేవలం 11 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు 23 కోట్ల రూపాయలు కేటాయించి ఆ పార్టీకి చెందిన వ్యక్తికే కాంట్రాక్టు కట్టబెట్టింది అని ఆరోపించారు. 23 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు జేబులు నింపుకోవడానికి పనికొచ్చాయని తప్ప రోడ్ల నిర్మాణం సక్రమమైన పద్ధతిలో జరగలేదని ఆరోపించారు. గత పాలకుల కంటే మేమేమి తక్కువా అన్నట్లుగా ఇప్పుడున్న కాంగ్రెస్, ప్రజా ప్రతినిధులు అదే దోపిడీ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు.యాకన్న గూడెం వద్దనున్న రాళ్ల వాగు బ్రిడ్జి కూలిపోయి భద్రాచలం నుండి వెంకటాపురానికి రాకపోకలు బంద్ అయి నెలలు గడుస్తున్న మన నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీలకు చీమకుట్టినట్లుగా లేదని విమర్శించారు. రహదారుల పునర్ నిర్మాణం కోసం, ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం సిపిఎం పార్టీ తలపెట్టిన ఉద్యమాలకు పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, కుమ్మరి శీను, కట్ల నరసింహాచారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, గొంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగుల చేయూత పింఛన్లు పెంచేంతవరకు ఈ పోరాటం ఆగదు

మిర్యాలగూడ ఆగస్టు 1 (నినాదం) : దివ్యాంగుల, చేయూత పెన్షన్లు పెంచేంతవరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని, అడగాల్సిన ప్రతిపక్షం అడగలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విమర్శించారు. మిర్యాలగూడ శ్రీ ఫంక్షన్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన వికలాంగుల, చేయూత పెన్షనర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ప్రచారంలో అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6,000లు, వృద్ధులకు రూ.4,000లు ఇస్తామని పిసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి చెప్పగా, అదేవిధంగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కూడా అదే స్థాయిలో పెన్షన్ ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన పెంచుతామని చెప్పిన రేవంత్ పెంచక పోగా, ఎన్నికలలో హామీ ఇచ్చిన కేసీఆర్ ప్రతిపక్షంలో ఉండి అడగలేక పోతున్నారని ఆరోపించారు. రేవంత్ బంగ్లాలో పుట్టగా, కేసీఆర్ గడీలో పుట్టిన వారని వారికి పేదల బాధలు ఎలా తెలుస్తాయన్నారు. తాను రిక్షా, ఆటో రిక్షా నడిపి పేదల బతుకులు తెలిసిన వాడినని ఆయన అన్నారు. చేయూత, వికలాంగుల పెన్షన్ పొందే వారు పేదలే ఉన్నారని వారి కోసం ఉద్యమించాలని రాష్ట్ర వ్యాప్తంగా తిరిగానని ఆయన తెలిపారు. పెన్షన్లు పెంచాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబును తాను ఎన్నికల ముందు కోరగా ఆయన గెలిచిన అనంతరం మే నెలలో హామీ ఇచ్చానని అధికారం చేపట్టని నాటి నుండి అమలు చేస్తున్నారని సిఎం అంటే అలా ఉండాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ పెంపు కోసం మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పర్యటన అనంతరం హైదరాబాద్ లో భారీ ఎత్తున సభ నిర్వహించి ప్రభుత్వానికి డిమాండ్ చేద్దామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు దైద సత్యం, వికలాంగుల హక్కుల పోరాట సమితి సమన్వయ కర్త జానకిరామయ్య, జాతీయ వైస్ చైర్మన్ అందే రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం, నాయకులు ఎండి.అహ్మద్ ఖాన్, రాష్ట్ర, జిల్లా, పట్టణ అధ్యక్షులు గీద్దే రమేష్, వెంకన్నయాదవ్, నాగరాజు, చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

హుజూర్ నగర్,ఆగస్టు 01,(నినాదం): ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఎకౌంట్ తీసుకోవాలని ఆర్ ఎం అనిల్ కుమార్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ అరబిందో పాఠశాలలో ఏఎంసిసి సూర్యాపేట మేనేజర్ ఎం.కె.సుకుమార్, గడ్డిపల్లి ఎస్బిఐ మేనేజర్ హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో జరిగిన జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉండొచ్చని అన్నారు. అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు, వివాహ ఖర్చులకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన స్కీమ్ క్రింద నామిని షేక్ సైదులుకి 2లక్షల భీమా చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎ.నాగేశ్వర్ రావు, ఎల్ డి ఎం వెంకట నాగప్రసాద్, సిఎంఎఫ్ఐ ప్రమోద్, ఎఫ్ఐ మూర్తి, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, హుజూర్ నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ పల్లి శ్రవణ్ కుమార్,గోపి, రాంబాబు, కౌన్సిలర్స్ ప్రసన్న,అశోక్,వెంకట్, గడ్డిపల్లి ఎస్బిఐ సిఎస్సి శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను
పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కోదాడ,ఆగస్టు1(నినాదం): కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కలిసి, జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందజేసారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పిడమర్తి గాంధీ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో.. జర్నలిస్టుల యూనియన్ జిల్లా నాయకులు కారింగుల అంజన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమ స్యలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా అంజన్న గౌడ్ మాట్లాడుతూ... గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడకు ఎమ్మెల్యేగా ఉన్న సమ యంలో కొంత మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని, ఈ నేప థ్యంలో అప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల సమ స్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని ,ఇటీవల మృతి చెందిన జర్నలిస్ట్ పడిశాల రఘు కుటుంబాన్ని సైతం ఆదుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల పూర్ణ చంద్రరావు, కే. సైదులు,సురేష్, రాము, మరికంటి లక్ష్మణ్, వెంకన్న, టి.నాగా రజు, శ్రీకాంత్, గోపాల్, టి.లక్ష్మణ్, నజీర్, శేఖర్, సంపత్, నాగరాజు మదు తదితరులు పాల్గొన్నారు.

మాలల సన్మాన సభ పోస్టర్ ఆవిష్కరణ

మల్లర్ ఆగష్టు 01(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం కొయ్యూరు గ్రామములో రాష్ట్ర మంత్రివర్యులు వివేక వెంకట స్వామికి మాలల సన్మాన సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. రేపు జరగబోయే పెద్దపల్లి మహాసభకు మాలల తోపాటు వివిధ దళిత సంఘ